# విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట

## (Justification by Faith)

## ఉపోద్ఘాతము

ఈ వరుసలో మనము పౌలు బర్నబాల మొదటి సువార్త ప్రయాణపు చివరి వరకు ఉన్న అపొస్తలుల కార్యములలోని లూకా వృత్తాంతము చదివిఉన్నాము. కొర్నేలీ అతని ఇంటివారు మార్పుచెందిన దగ్గర నుండి యేసు యొక్క అన్యుల సువార్తీకరణ ప్రణాళిక ఉదృతమైనది. ఆది. 12:1-3 లోని దేవుని ప్రధాన కదలిక యొక్క వ్యతిరేక పవనాలు ప్రతిచోట యూదుల మధ్య అనుభూతికి వస్తున్నవి. అన్యుల నుండి క్రైస్తవులైన వారు ఇప్పుడు అబ్రాహామును తమ తండ్రి అని పిలువ గలరు (రోమా 9:25,26). అద్భుతం!

చిన్న ఆసియాలో యేసు యొక్క మొదటి ప్రధాన పరిచర్య ప్రయత్నము చాలా విజయ వంతమైనది. అయితే, క్రొత్తగా కనుగొనబడిన క్రీస్తునందలి దేవుని సంఘములో పాలుపొందుటకు అన్యుల ఆహ్వానము వాస్తవముగా, దేవుని కదలిక అని సభ్యులందరు తప్పని సరిగా ఎరుగవలసిన అవసరమైయున్నది (1 థెస్స. 2:14). తత్ఫలితముగా, అపొస్తలుల కార్యములు 15వ అధ్యాయములో యేసు అపొస్తలుల పెద్దల సభను ఏర్పాటు చేసినాడు. మూడవ భాగము, నాలుగవ పాఠము చూడుము. పౌలు, అతని జట్టువారు, సీల, తిమోతిలు, లూకా తెలిపిన రెండవ సువార్త ప్రయాణములో యెరూషలేము సభవారి పత్రికను క్రొత్త సంఘములకు చేరవేసినారు (అపొ. కార్య. 16:4). త్రోయలో పౌలు, సీల, బర్నబాలతో అపొస్తలుల కార్యముల గ్రంథకర్త చేరినట్లు సర్వనామము మార్పు ద్వారా మనము గమనించవచ్చును. ఆసియాలోని త్రోయనుండి ఐరోపాలోనికి సువార్తను తీసుకొని వెళ్లుటకు పరిశుద్ధాత్మ ద్వారా యేసు వారిని నడిపించి నాడు (16:6-10). ఐరోపాలోని ఫిలిప్పునకు లూకా వారితో కూడ వెళ్లెను.

పిసిదియలోని అంతియొకయలో సమాజమందిరములో పౌలు బోధను లూకా తెలియజేయ నంతవరకు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను బోధ పరిచయము చేయబడ లేదని దయచేసి గమనించండి (అపొ. కార్య. 13:13-41). మొదటి శతాబ్దపు క్రైస్తవుల కొరకు ఈ బోధ చురుకుగా పనిచేయుటలేదని దీని అర్థము కాదు మానవులు పాపులైన దగ్గర నుండి అది చురుకగానే ఉన్నది; లేనిచో దేవునికి మానవునికి మధ్య సమాధానము సాధ్యమయ్యేది కాదు (రోమా 5:1). క్రిందివ్వ బడిన కొన్ని లేఖనములు, చరిత్రను మరియు బోధకొరకైన ఉద్దేశమును మనకు గుర్తుచేస్తాయి.

## పాఠము

అపొ. కార్య. 13:39. నీతిమంతులుగా తీర్చబడినారు.

హెబ్రీ. 11:4. హేబేలు విశ్వాసమును బట్టి నీతిమంతుడని సాక్ష్యము పొందెను.

హెబ్రీ. 11:7. విశ్వాసమును బట్టి నోవహు లోకము మీద నేరస్థాపన చేసి విశ్వాసము బట్టి కలుగు నీతికి వారసుడాయెను.

ఆది. 15:6. అబ్రాహాము యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగాఎంచెను.

ఆది. 12:1-3. నిబంధనల ద్వారా దేవుడు అబ్రాహాముతో భూమి యొక్క సంస్థ వంశములు నీయందు ఆశీర్వదింపబడును అని చెప్పెను.

ఆది. 22:15. అబ్రాహాము విశ్వాసము పరిపూర్ణమైనప్పుడు, సమస్త వంశములనుండి క్రైస్తవులను దీవించు దేవుని వాగ్దానము అబ్రాహామునకు దేవదూత ద్వారా తిరిగి చెప్పబడెను.

ఆది. 17:11. నిబంధన గుర్తుగా భౌతిక సున్నతి ఇశ్రాయేలీయులకు దేవుని చేత నియ మించబడినది. అబ్రాహాము విశ్వాసము ద్వారా నీతిమంతుడుగా లెక్కింప బడిన తరువాత వారు వాగ్దాన పుత్రులైనారు. రోమా. 9:7,8 చూడండి.

బోధ. రోమా 3:21-26.

1. పాపి మనస్సాక్షి నుండి అపరాధమును తీసివేయుటకు బలియొక్క నాణ్యత మెరుగు పరచబడినది. 2 కొరింథీ. 5:21; హెబ్రీ. 9:9,14; 10:2.
2. యేసు యొక్క బలిని బట్టి గత పాపములు తీసివేయుట ద్వారా దేవుడు నీతిమంతులుగా తీరుస్తున్నాడు.
3. మనిషి విశ్వాసము యొక్క నాణ్యత, యాకోబు 2:20-24; గలతీ 5:6. నీతిమంతులుగా తీర్చబడుట దేవుని ఆజ్ఞలకు స్పందించి ప్రేమతో చేసిన క్రియల ద్వారా పరిపూర్ణమైన విశ్వాసమును కోరుతుంది.
4. బోధను అనుభవపూర్వకముగా అన్వయించుకొనుట. 1 యోహాను 2:29; 3:7-10 చూడండి.

క్రైస్తవుల కొరకు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు బోధ క్రొత్త నిబంధన యొక్క వ్యక్తిగత ఫలితము.

1. రోమా 3:30. విశ్వాసులైన క్రైస్తవులందరికి నీతిమంతులుగా తీర్చబడుట అనుగ్రహించబడినది.
2. రోమా 5:1. ఇది క్రైస్తవులకు దేవునితో సమాధానాన్నిస్తుంది.

3. రోమా 5:18. ఆత్మీయ మరణమును దాటిన తరువాత అది క్రైస్తవులకు పరిశుద్ధ పరచబడిన జీవితమునిస్తుంది. యోహాను 5:24 చూడండి.
4. రోమా 3:31. ఇది మోషేకివ్వబడిన కొన్ని నియమాలను ఎత్తిపడుతుంది. రోమా 8:4 చూడండి.
5. రోమా 5:21. నీతి ద్వారా కృపను నిత్యజీవమునకు ఏలనివ్వండి.

**తరువాత పాఠములో చార్టును గూర్చి**: మన తరువాత పాఠములోని చార్టు అపొస్తలుల కార్యములలో లూకా మిగతా వృత్తాంతము ద్వారా మనలను నడిపిస్తుంది. మూడు పేజీలు ఐదు వరుసలుగా విభజింపబడినవి. దయచేసి ప్రతి వరుస యొక్క శీర్షికను జాగ్రత్తగా గమనించండి. శీర్షికలు వాటికవే వివరించుకొంటాయి; అయినప్పటికి, చార్టులు ఎలా చదువవలెనో దానిని గూర్చి ఒక మాట. వరుసలు, శీర్షికలు క్రిందకు రెండు, మూడు పేజీలకు కొనసాగుతాయి.

ఉదాహరణకు మొదటి వరుస హెడ్డింగు పాత్రలు. ఇది పదహారవ అధ్యాయ ములో జట్టుతో ప్రారంభమవుతుంది మరియు మూడు పేజీలలో క్రిందికి చదువుట ద్వారా కథ మిమ్ములను రోమాకు మరియు అపొస్తలుల కార్యముల చివరకు తీసుకు వెళుతుంది. చార్టు యొక్క రూపకల్పన మొదటి కాలములో పాత్రలను గుర్తించుటకు చేయబడినది. కాబట్టి వారు పటములోఎక్కడుంటారో తెలిసికొనుటకు దయచేసి అడ్డముగా చదవండి. రెండవ వరుస మూడవ వరుసలో ఎవరైనా వ్యతిరేకులుంటే, వారి వ్యతిరేకులు పరిచయం చేయబడతారు. అపొస్తలుల కార్యములు సువార్తీకరణ వృత్తాంతములలో దైవ ప్రసన్నత యొక్క అవగాహన మనకు కలిగించుట కొరకు, వారిజోక్యము 4వ వరుసలో తెలుపబడినది. పత్రికల అపొస్తలుల కార్యములకు సంబంధించి ఉండుట వలన ఐదవ వరుస పత్రికల శ్రద్ధకు పురికొల్పుతుంది. **ఈ బోధ అపొస్తలులు కార్యములలో ఒక సారే తెలుపుట వల్ల ప్రశ్నల అభ్యాస పత్రము లేదు.**